అనంత కరుణామయుడూ, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## <u>ఏనాడూ వమ్ముకాని గాఢ నమ్మకం</u>

మక్కానగరంలో యువకుడిగా ఉన్న కాలం నుండి మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం అత్యంత నిజాయితీ పరుడిగా ప్రసిద్ధిచెందినారు. తమను మోసగించినట్లుగా ఒకరు కూడా ఏనాడూ ఆయనపై ఆరోపణలు చేయలేదు. దీనికి విరుద్ధంగా, "అల్ అమీన్" అనే మారు పేరుతో ప్రజలలో ప్రఖ్యాతి గాంచినారు. అల్అమీన్ అంటే అత్యంత విశ్వసనీయుడు, నమ్మకస్తుడు, నిజాయితీపరుడు. అతని తెగవారు ఆయనకు ఈ మారుపేరును ఆయనపై దైవవాణి అవతరింపక చాలాకాలం క్రితమే ఇచ్చినారు. నిజానికి, ఆయనలోని నిజాయితీ మరియు అత్యంత విశ్వాసాన్ని గుర్తించి ఖతీజా ఆయనకు భార్యగా జీవించాలని ఆరాట పడినారు. ఆ కాలంలో మక్కా ప్రజలు ఇంటికి కావలసిన వస్తువుల ఎగుమతి దిగుమతి చేసుకొనుటకు సిరియాకు సామాజిక, వార్షిక సందర్శనలు చేసెడివారు. ఇలా ఖతీజా ఆమె వాణిజ్యాన్ని చూసుకొనుటకు మొహమ్మద్ ను నియమించి వ్యాపార ప్రయాణములకు పంపెడివారు. అక్కడ మొహమ్మద్ ఏ విధముగా అయితే మెలిగేవారో తన దూతల ద్వారా తెలుసుకున్నారు. అప్పుడే ఆయనను ఒక గొప్ప విశ్వసనీయుడిగా మరియు నమ్మకమును వమ్ముచేయని మనిషిగా ఆమె గుర్తించారు. వెంటనే ఆమె పెళ్ళిసంబంధం పంపి, మొహమ్మద్ ను వివాహమాడినారు. అలా ఆమె ఆయన యొక్క మొదటి భార్య అయినారు. ఆయన కూడా ఆమె సహచరిత్వాన్ని గౌరవించెను మరియు వారిది సంతోషకరమైన దాంపత్యము అయ్యెను.

కొన్ని సంవత్సరాల క్రితం, అంటే మొహమ్మద్ కు ప్రవక్తత్వం ఇవ్వబడక మునుపు, మక్కా ప్రజలకు పవిత్ర స్థలమైన కాబా గృహానికి మరమ్మత్తులు చేసి, పటిష్టం చేయాలనే ఆలోచన వచ్చింది. దీనిని ఒక గౌరవంగా భావించి అన్ని తెగలవారు పంచుకున్నారు. చివరగా నల్లరాయిని (హజరే అస్వద్) దాని నిజ స్థానంలో పెట్టే సమయంలో వారి మధ్య తగాదా ఏర్పడింది. నల్లరాయిని పెట్టే పనిని వారు అత్యంత గౌరవకార్యంగా భావించారు. మరియు ప్రతి తెగవారు ఆ ప్రత్యేక గౌరవం తమకే దక్కాలని తాపత్రయ పడినారు. తగాదా పెరిగి పెద్దదైంది. వాళ్ళు ఒక నిర్ణయానికి రాలేకపోయారు. చివరికి ఈ తగాదా ఒక పెద్ద యుద్ధంగా మారేలా తయారైంది. ఎలాగైతేనేమి, ఈ విషయంలో ఒక మధ్యవర్తిని నియమించాలని వాళ్ళలోని కొంతమంది విజ్ఞులు

ఒక సలహా ఇచ్చారు. అది అందరికీ నచ్చింది. మరియు ఎవరైతే ఫలానా ద్వారం నుండి ముందు ప్రవేశిస్తారో అతనినే తమకు మధ్యవర్తిగా నియమించాలని తీర్మానించుకున్నారు. ఆ ద్వారం పై దృష్టి నిలిపి వారు అలా నిరీక్షిస్తుండగా, ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం దాని ద్వారా లోపలికి ప్రవేశించారు. ఆయనను చూడగానే అందరి ముఖాలు సంతోషంతో వెలిగి పోయాయి. ఎందుకంటే వారికి ముహమ్మద్ వ్యక్తిత్వం, నిజాయితీ మరియు మంచితనం తెలుసు. వాళ్ళు గొంతెత్తి ఇలా అరిచారు "ఇదిగో 'అల్ అమీన్' మన ముందుకు వచ్చేసారు." ఆ తరువాత జరిగిన సంగతి ఆయనకు తెలిపి ఆయన తీర్పును అంగీకరిస్తామని అంగీకరించారు. ఇక్కడ గ్రహించాల్సింది ఏంటంటే వాళ్ళు ఆయనను "ఓ ముహమ్మద్" అని పిలవటానికి బదులుగా, అల్ అమీన్ అనే మారుపేరుతో పిలిచారు. ఇక్కడ ముహమ్మద్ గుర్తింపబడిన ప్రత్యేక లక్షణం – ఆయనపై వారికున్న ప్రగాఢనమ్మకం మరియు తన వాగ్దానాన్ని నిలబెట్టుకునే నిజాయితీ.

ముహమ్మద్ వారి వివాదాన్ని విన్నారు మరియు వెంటనే అందరికి ఆమోదయోగ్యమైన ఒక పరిష్కారాన్ని చూపించారు. ఆయన ఆ పవిత్ర నల్లరాయిని ఒక పెద్ద గుడ్డ మీద పెట్టి, మరియు ప్రతి తెగనుండి ఒకరు ముందుకు వచ్చి, ఆ గుడ్డను పట్టుకోవాలని ఆదేశించారు. వారంతా కలిసి ఆ గుడ్డను ఎత్తారు మరియు నల్లరాయిని ఉంచవలసిన స్థానం దగ్గరకు తీసుకువెళ్ళారు. అప్పుడు ముహమ్మద్ స్వయంగా ఆ రాయిని ఎత్తి, దాని స్థానంలో అమర్చారు. ఈ విధంగా ఆ వివాదం సమసిపోయింది మరియు వాళ్ళు ఘోరయుద్ధం నుండి తప్పించుకోగలిగారు.

మక్కాలోని మొత్తం ఆయన జీవితకాలంలో, ప్రజలు తమ విలువైన సామాన్లను భద్రపరచమని ఆయనకు ఇచ్చేడివారు. ఆ సమయంలో బ్యాంకులు గాని, లాకర్లు లేదా భద్రపరిచే చోట్లు ఉండెవికావు. కావున ఎవరి వద్దనైన ఏదైన విలువైన వస్తువులు ఉంటే, వాటిని ఆయన వద్ద దాచి పెట్టుకునే వారు. తమ ఇంటిలో ఉంటే పోగోట్టుకునే లేదా దొంగలింపబడే భయం కలిగితే, వెంటనే వాటిని ముహమ్మద్ కు ఇచ్చేడివాడు. వారికి తెలుసు అవి ఆయన వద్ద భద్రంగా ఉంటాయని. నమ్మకముతో కూడిన అతని పేరు ప్రతిష్ట ఏనాడూ అనుమానానికి దారి తీయలేదు. ప్రజలు ఏదైతే భద్రపరచాలనుకున్నారో దానిని త్వరగా ఆయనకు ఇచ్చేడివారు. ముహమ్మద్ ఇస్లాం ప్రచారం మొదలపెట్టిన తరువాత కూడా వాళ్ళు ఇదే పద్దతిని కొనసాగించారు. అయితే పేరు ప్రతిష్టలున్న చాలా మంది మక్కా ప్రజలు ఆయన ధర్మ ప్రచారాన్ని స్వీకరించలేదు.

చాలా మంది ఆయన అబద్ధము చెబుతున్నారని నిందించారు. అయినను విలువైన వస్తువులను దాచడంలో ఆయనపై నమ్మకము మాత్రం ఉంచేవారు. అదెలా కుదురుతుంది – ఒకవైపు అబద్ధాలాడుతున్నారని నిందించడం – మరోవైపు ఆయనపై నమ్మకంలో తమ వస్తువులను ఆయన వద్ద ఉంచుకోవటం? అయితే వాళ్ళు నిందించడానికి కారణం ఏంటంటే ఆయన ఏదో కల్పిత కథ సృష్టించి దేవుడితో పోల్చుతున్నాడని వారు భావించడం. మరో మాటలో చెప్పాలంటే, ఆయన అల్లాహ్ మీద అబద్ధమాడుతున్నాడని భావించడం. అయినను వాళ్ళు ఆయనపై నమ్మకము ఉంచెడివారు.

వాళ్ళు పెట్టిన నమ్మకం మంచిదే అయింది. మొహమ్మద్ వాళ్ళను అల్లాహ్ విషయంలో మోసం చేస్తున్నారనడానికి ఏ విధమైన సాకూ వారికి దొరక లేదు. ఎప్పుడైతే విపరీతమైన పరిస్థితులు ముందుకు వచ్చాయో అంటే ఎంత చెప్పినా వినకుండా, ప్రజలు ఇస్లాం స్వీకరించడం జరుగుతుందో అపుడు ఖురైషీయులు ఆయనను చంపాలని కుట్ర పన్నారు. ఈ దారుణమైన పన్నాగంలో పాలుపంచుకునేందుకు ప్రతి తెగలోని ఎకరిని ఎన్నుకున్నారు. వీళ్ళంతా వెళ్ళి ఆయన ఇంటిని చుట్టుముట్టారు. అయితే అల్లాహ్ దయ వలన, మొహమ్మద్ వారి కుట్ర నుండి సురక్షితంగా బైటపడ్డారు. కాని ఇల్లు వదిలి వెళ్ళే ముందు ఆయన తన బాబాయి కొడుకైన అలీను తన మంచంపై పడుకో బెట్టి, వాళ్ళకు మొహమ్మద్ అక్కడే ఉన్నాడనే నమ్మకం కలిగేలా చేసారు. ఇంకా మక్కా ప్రజలు ఆయన వద్ద భద్రపరచడానికి ఇచ్చిన విలువైన వస్తువులను వాపసు చేయమని అలీని ఆదేశించారు. ఇక్కడ ఆశ్చర్య పడవలసిన విషయం ఏంటంటే, ఇంత జరిగినా ఆ ప్రజలు అసలైన వాస్తవాన్ని గుర్తించలేకపోయారు మరియు గ్రహించలేకపోయారు. అదేమిటంటే - మొహమ్మద్ వారి నమ్మకాన్ని వమ్ము చేయరనడానికి ఒక గుర్తు. ఆయన ఏనాడూ అబద్ధమాడలేదు, దీని అర్థం ఏంటంటే ఆయన ఏదైతే చెప్పారో, ప్రచారం చేశారో, దానిని అల్లాహ్ ఆయన ద్వారా పంపినాడు. ఇదే అసలైన సత్యము.

నమ్మకం ఉంచడం అనేది కేవలం ఇచ్చిన సామగ్రిని మరియు వస్తువులను వారి యజమానులకు వాపసు చేయడం వరకే పరిమితం కాదు. నమ్మకం అంటే అన్ని ఆచరణలలో మరియు లావాదేవిలో నిజాయితీ చూపడం. మొహమ్మద్ దీనికి చిహ్నంగా గుర్తించబడినారు. ఆయన ఏనాడూ ఇచ్చిన వాగ్దానాన్ని వమ్ము చేయలేదు. మరియు ఎప్పుడూ అబద్ధము చెప్పలేదు - ఎగతాళిగా అయినా సరే. ఆయన ఏదైతే చెప్పేవారో లేదా ఏదైతే చేసేవారో, అదంతా నిజాయితీ, మంచితనం మరియు గట్టి నమ్మకం పై ఆధారపడి ఉండేవి. కావున, ఆయనతో ఏ

విధమైన లావాదేవీలు చేయని వారితో సహా, ఏ ఒక్కరు కూడా ఆయన గురించి తప్పుగా ఆరోపణలు చేయలేదు, చివరికి ఎంత పెద్ద నమ్మదగిన విషయంలో కూడా.

ఇదే విధానాన్ని మొహమ్మద్ తన ఇంటి వారందరికి అమలు చేయడానికి ఆదేశించారు. ఆయన భార్యలందరూ వాళ్ళ జీవిత కాలం మొత్తం ఆయన విధానాన్నే అవలంబించారు. మొహమ్మద్ పరమపదించిన తరువాత కొందరు భార్యలు మరికొన్ని దశాబ్దాల వరకు జీవించి ఉన్నారు. కాని వాళ్ళంతా ఆయన నడవడికనే అనుసరించారు. ఎవరైతే మొహమ్మద్ సహచర్యంలో గడిపారో, వారు ఆయన నడవడికనే అవలంభించారు. వాళ్ళంతా గుర్తించింది ఏంటంటే ప్రజలతో మెలగడానికి వాళ్ళు ఆదేశంగా తీసుకోడానికి మొహమ్మద్ కంటే మెరుగైన వ్యక్తి మరొకరు లేరు. ఆయనే ఒక మంచి టీచరు మరియు తమ జీవితాలలో దేని ద్వారా అయితే మంచి జరుగుతుందో అదే వాళ్ళంతా మొహమ్మద్ నుండి నేర్చుకున్నారు.

ఉమ్మె సయీద్